# వస్త్రములు

**మూలవాక్యము:యోహాను 19:23,24 – సైనికులు యేసును సిలువ వేసిన తరువాత ఆయన వస్త్రములు తీసుకొని, యొక్కొక్క సైనికునికి ఒక్కొక్క భాగము వచ్చునట్లు వాటిని నాలుగు బాగములు చేసిరి ఆయన లంగీని కూడా తీసుకొని, ఆ అంగీ కుట్టులేక పైనుండి యావత్తు నేయబడినది గనుక। వారు– దానిని చింపక అది ఎవనికి వచ్చునో అని దాని కోసరము చీట్లు వేయుదుమని యొకరితో ఒకరు చెప్పుకొనిరి. వారు నా వస్త్రములను తమలో పంచుకొని నా అంగికోసరము చీట్లు వేసిరి అను లేఖనము నెరవేరునట్లు ఇది జరిగెను. ఇందుకే సైనికులు ఈలాగు చేసిరి.**

వస్త్రము ఎందుకు? మన మానమును కప్పుకోవడానికి **(ఆది3:21)** దేవుడు ఇచ్చిన ఒక .... దేవుడు మనుష్యుని సృష్టించినప్పుడు బట్టలు, వస్త్రాలు ఉన్నాయా? దేవుడు సమస్త సృష్టిలోని జీవరాసుల ను సృష్టించినప్పుడు ఏ జీవికివస్త్రములు లేవు. అయితే సాతాను ప్రేరేపణ వల్ల అవిధేయులై ఆ నిషేధించిన ఫలమును తినడం వల్ల కన్నులు తెరువబడి వారు దిగంబరులని తెలిసికొనిరి దేవుడు చర్మపు చొక్కాయిలను వారికి కుట్టించెను. అంటే వారి పాప పరిహారార్ధం జంతువులను బలి ఇచ్చి వారి పాపములను పరిహరించి వారికి వస్త్రము ఇచ్చారు. ఈ రోజు మనం కొన్ని రకాలైన వస్త్రాలను గురించి తెలుసుకుందాం!

## వివిధ రకముల వస్త్రములు:

**దుఃఖవస్త్రము:**

**కీర్తన 35:14** అతడు నాకు చెలికాడైనట్టును సహోదరుడైనట్టును నేను నడుచుకొంటిని. తన తల్లి మృతి నొందినందున దుఃఖవస్త్రములు ధరించు వానివలె క్రుంగుచుంటిని.

**మలిన వస్త్రము:**

**జెకర్యా 3:3** యెహోషువా మలిన వస్త్రములు ధరించినవాడై దూత సముఖములో నిలువబడియుండగా

**వైధవ్య వస్త్రములు: ఆది 38:14** అప్పుడు షేలా పెద్దవాడై నప్పటికిని తాను అతనికియ్యబడకుండుట చూచి తన వైధవ్యవస్త్రములను తీసివేసి, ముసుకువేసికొని శరీరమంతయు కప్పుకొని, తిమ్నాతునకు పోవు మార్గములోన

**బందీ గృహ వస్త్రములు: యిర్మీయా 52: 33** - మరియు అతడు తన బందీగృహ వస్త్రములు తీసివేసి వేరు వస్త్రములు ధరించికొని తన జీవితకాలమంతయు ఎవీల్మెరోదకు సన్నిధిని భోజనము చేయుచువచ్చెన.

**విచిత్ర వస్త్రము (నిలువుటంగీ):**ఆది 37:3 : మరియు యోసేపు ఇశ్రాయేలు వృద్ధాప్యమందు పుట్టిన కుమారుడు గనుక తన కుమారులందరికంటే ఎక్కువగా అతన్ని ప్రేమించి అతనికొరకు విచిత్రమైన నిలువు టంగీ కుట్టించెను.

**తండ్రి యైన దేవుడు మనలను ప్రేమించి మనకివ్వడానికి సిద్ధపరచిన కొన్ని ప్రత్యేకమైన వస్త్రములను గురించి ధ్యానం చేసుకుందాం.**

**దేవుడు దయచేయు వస్త్రములు:**

1. **ఉల్లాస వస్త్రములు,స్తుతి వస్త్రములు :**

**యెషయా 61:3** సీయోనులో దుఃఖించువారికి ఉల్లాస వస్త్రములు ధరింపజేయుటకును బూడిదెకు ప్రతిగా పూదండను దుఃఖమునకు ప్రతిగా ఆనందతైలమును భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతివస్త్రమును వారికిచ్చుట కును ఆయన నన్ను పంపియున్నాడు. యెహోవా తన్ను మహిమపరచుకొనునట్లు నీతి అను మస్తకివృక్షములనియు యెహోవా నాటిన చెట్లనియు వారికి పేరు పెట్టబడును.

2. **సంతోషవస్త్రము:**

**కీర్తన 30:12** నీవు నా గోనెపట్ట విడిపించి, సంతోషవస్త్రము నన్ను ధరింపజేసియున్నావు. యెహోవా నా దేవా, నిత్యము నేను నిన్ను స్తుతించెదను.

3. **నీతి వస్త్రము:**

**కీర్తన 132:9** నీ యాజకులు నీతిని వస్త్రమువలెధరించుకొందురుగాక; నీ భక్తులు ఉత్సాహగానము చేయుదురు గాక.

4. **రక్షణ వస్త్రము:**

**యెషయా 61:10** శృంగారమైనపాగా ధరించుకొనిన పెండ్లికుమారుని రీతిగాను ఆభరణములతో అలంకరించుకొనిన పెండ్లికుమార్తెరీతిగాను ఆయన రక్షణ వస్త్రములను నాకు ధరింపజేసియున్నాడు. నీతి అను పైబట్టను నాకు ధరింపజేసియున్నాడు. కాగా యెహోవాను బట్టి మహానందముతో నేను ఆనందించుచున్నాను. నా దేవుని బట్టి నా ఆత్మ ఉల్లసించుచున్నది.

5. **దీన వస్త్రము:**

**1పేతురు 5:5** చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి; మీరందరు ఎదుటివాని యెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి; దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును.

6. **ప్రశస్త వస్త్రము:** లూకా 7:25 - మరేమి చూడ వెళ్లితిరి? సన్నపు బట్టలు ధరించుకొనిన వానినా? ఇదిగో ప్రశస్తవస్త్రములు ధరించుకొని, సుఖముగా జీవించువారు రాజగృహములలో ఉందురు.

7. **రక్తవర్ణ వస్త్రము:**

**సామె 31:21** తన యింటివారికి చలి తగులునని భయపడదు. ఆమె యింటి వారందరు రక్తవర్ణ వస్త్రములు ధరించినవారు.

8. **పెండ్లి వస్త్రము: మత్తయి 22:12** రాజు కూర్చున్న వారిని చూడ లోపలికి వచ్చి, అక్కడ పెండ్లివస్త్రము ధరించుకొనని యొకని చూచి, స్నేహితుడా, పెండ్లి వస్త్రములేక ఇక్కడి కేలాగు వచ్చితి వని అడుగగా వాడు మౌనియై యుండెను.

**యాజకుడు ధరించవలసిన వస్త్రములు:**

9. **తెల్లని వస్త్రము:**

**ప్రసంగి 9:8** ఎల్లప్పుడు తెల్లని వస్త్రములు ధరించుకొనుము, నీ తలకు నూనె తక్కువ చేయకుము.

**10. సేవా వస్త్రములు : నిర్గమ 35: 19**- పరిశుద్ధస్థలములో సేవచేయుటకు సేవావస్త్రములు అనగా యాజకుడైన అహరోనుకు ప్రతిష్ఠిత వస్త్ర ములు యాజకులగునట్లు అతని కుమారులకును వస్త్రములు నవియే అనెను.

**11. ప్రతిష్ఠిత వస్త్రము:**

**నిర్గమ 28:2** అతనికి అలంకారమును ఘనతయు కలుగునట్లు నీ సహోదరుడైన అహరోనుకు ప్రతిష్ఠిత వస్త్రములను కుట్టవలెను.

**మన వస్త్రముల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు:**

1. **చిమ్మట కొట్టకుండా జాగ్రత్త పడాలి:**

   **యాకోబు 5: 2** - మీ ధనము చెడిపోయెను; మీ వస్త్రములు చిమ్మటలు కొట్టినవాయెను.

2. **ఉదుకుకోవాలి: ప్రకట 7: 14** - అందుకు నేను అయ్యా, నీకే తెలియుననగా అతడు ఈలాగు నాతో చెప్పెను వీరు మహాశ్రమలనుండి వచ్చిన వారు; గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపుచేసికొనిరి.
3. **వస్త్రములు కాపాడుకోవాలి: ప్రకట 16:16**- ఇదిగో నేను దొంగవలె వచ్చుచున్నాను; తాను దిగంబరుడుగా సంచరించుచున్నందున జనులు తన దిసమొలను చూతురేమో అని మెలకువగా ఉండి తన వస్త్రము కాపాడు కొనువాడు ధన్యుడు.

**మన శత్రువులకు దేవుడు ధరింపచేయు వస్త్రములు:**

**కీర్తన 132: 18**- అతని శత్రువులకు అవమానమును వస్త్రముగా ధరింప జేసెదను అతని కిరీటము అతనిమీదనే యుండి తేజరిల్లును అనెను.

**దేవుడు ధరించిన వస్త్రములు:**

1. **ప్రతిదండనఅను వస్త్రమ : యెషయా 59:18** ప్రతిదండనను వస్త్రముగా వేసికొనెను. ఆసక్తిని పై వస్త్రముగా ధరించుకొనెను. వారి క్రియలను బట్టి ఆయన ప్రతిదండన చేయును. తన శత్రువులకు రౌద్రము చూపును తన విరోధులకు ప్రతికారము చేయును ద్వీపస్థులకు ప్రతికారము చేయును.
2. **ప్రభావ వస్త్రము: కీర్తన 93: 1**- యెహోవా రాజ్యము చేయుచున్నాడు ప్రభావమును ఆయన వస్త్రముగా ధరించియున్నాడు.
3. **రక్తవర్ణ మరియు శోభితవస్త్రము :**

   **యెషయా 63:1** రక్తవర్ణ వస్త్రములు ధరించి ఎదోము నుండి వచ్చుచున్న యితడెవడు? శోభితవస్త్రము ధరించినవాడై గంభీరముగా నడుచుచు బొస్రానుండి బలాతిశయముతో వచ్చుచున్న యితడెవడు? నీతిని బట్టి మాటలాడుచున్న నేనే రక్షించుటకు బలాఢ్యుడనైన నేనే.

**ముగింపు:–**

**నీవు ఏ వస్త్రములు ధరించుకొనియున్నావు? ....**

## అట్టి కృప దేవుడు మనకందరికి దయచేయును గాక!